# విద్య

## విద్యార్థులకు చేదోడు వాదోడు

1. ప్రముఖ కవి, విమర్శకుడు, పరిశోధకుడు అయిన ఆరుద్ర అసలు పేరు? -భాగవతుల శంకరశాస్త్రి
2. జంఘాల శాస్త్రి పాత్రను సృష్టించిన రచయిత? -పానుగంటి లక్ష్మీనరసింహ శాస్త్రి
3. అత్తగారు పాత్రను తెలుగువారికి పరిచయం చేసిన రచయిత్రి? -భానుమతీ రామకృష్ణ
4. తల్లి యొకతె సాకు తనయుల బదిమంది ఉంగలోన ప్రేమ రంగరించి తల్లియొకతె బరువు తనయు లెందరికైన... ఈ కవిత రాసినది? -నార్ల వేంకటేశ్వరరావు
5. నాకుగాదులు లేవు: నాకుషస్సులు లేవు అని వల్కిన కవి? -దేవులపల్లి కృష్ణశాస్త్రి
6. నా అక్షరాలు వెన్నెల్లో ఆడుకునే అందమైన ఆడ పిల్లలు ఈ మాటలన్నది? -దేవరకొండ బాలగంగాధర్ తిలక్
7. కాసుల పురుషోత్తమ కవి రచించిన శతకం -ఆంధ్రనాయక
8. శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రి రచించిన ప్రథమ నవల? -మిథునానురాగం
9. ఎంకిపాటలు రచయిత? -నండూరి సుబ్బారావు
10. రాజుల్ మత్తుల్ వారి సేవ నరక ప్రాయంబు అన్న పద్యపాదం ఈ శతకం లోనిది? -శ్రీకాళహస్తీశ్వర శతకం
11. నగరంలో వాన అనే కవితను రచించినది? - కుందుర్తి ఆంజనేయులు
12. గల్పిక అంటే? - కథానిక
13. అమృతం కురిసిన రాత్రి గేయ రచయిత? -దేవరకొండ బాలగంగాధర్ తిలక్
14. ఆంధ్రపురాణ కర్త? -మధునాపంతుల సత్యనారాయణ
15. ఆంధ్రపౌరుషంను రచించిన కవి? -విశ్వనాథ
16. వేదాలకున్న సామాన్య నామం? -శ్రుతులు
17. తొలి తెలుగు యక్షగానం? - సుగ్రీవ విజయం
18. తెలుగులో ఒక ముఖ్యమైన పండుగపేరుతో రాయబడిన రసవత్తర కావ్యం? - దీపావళి
19. తెలుగులో తొలి వీధి రూపకం? -క్రీడాభిరామం
20. నవనాథ చరిత్ర రాసినవారు? - గౌరవ
21. సంవిధాన చక్రవర్తి బిరుదు ఉన్న కవి? -శ్రీనాథుడు
22. కవికోకిల బిరుదాంకితులు? -జాషువా
23. సిప్రాలి రచన? - శ్రీశ్రీ
24. ముత్యాలసరం ఛందస్సు? -మాత్ర ప్రధానం
25. కీలుబొమ్మలు అనేది? - నవల
26. రామాయణ విషవృక్షం రాసినది? -రంగనాయకమ్మ
27. శ్రీశ్రీ ఆత్మకథ పేరు? -అనంతం
28. కృష్ణశాస్త్రి బాధ ప్రపంచానికి బాధ, ప్రపంచం బాధంతా శ్రీశ్రీ బాధ అని చెప్పినవారు? -చలం
29. ఆంధ్రాషెల్లీగా పేరు పొందింది? -దేవులపల్లి కృష్ణశాస్త్రి
30. నైలునదీ నాగరికతలో సామాన్యుని జీవితమెట్టిది? అని ప్రశ్నించినది? - సినారె
31. దక్షిణ దేశ విద్యాసాగరుడు అని కీర్తి పొందినవారు? -కందుకూరి
32. తెలుగులో మొదటి యాత్రాచరిత్రను రాసినవారు? -కందుకూరి వీరేశలింగం
23. కాంతాన్ని కథానాయిక చేసిన రచయిత? -మునిమాణిక్య నరసింహారావు
24. అమలిన శృంగారత్వంను ప్రతిపాదించినవారు? -రాయప్రోలు
25. తొలి తెలుగు విప్లవకావ్యం? -తెలంగాణా
26. అక్షర రమ్యత ఏ మహాకవి కవితాగుణంగా పరిగణించబడుతోంది. - నన్నయ
27. తొలిసారిగా తెలుగులో అపరాధ పరిశోధన నవలలు రాసినవారు? -మంత్రిప్రగడ భుజంగరావు
28. విష్ణుమాయావిలాసము, యక్షగానం రాసిందెవరు? -కంకంటి పాపరాజు
29. అలజడి మా జీవితం, ఆందోళన మా ఊపిరి, తిరుగుబాటు మా వేదాంతం... అని చెప్పిన కవి? -శ్రీశ్రీ
30. తెలుగులో తొలి చారిత్రక కావ్యం? -సిద్దేశ్వర చరిత్ర
31. విజయ విలాసం కృతికర్త? -చేమకూర వేంకటకవి
32. పింగళి, సూరన కృతి? -కళాపూర్ణోదయం
33. రాఘవ పాండవీయంను రచించినది? - పింగళి సూరన్న
34. కందుకూరి రుద్రకవి రాసిన యక్షగానం? -సుగ్రీవ విజయం
35. ప్రబంధ ప్రక్రియకు చెందిన కావ్యం? -నిరంకుశోపాఖ్యానం
36. రాధామాధవ కవిగా ప్రఖ్యాతుడైన కవి? -చింతలపూడి ఎల్లనార్యుడు
37. విష్ణుచిత్తీయం అనే నామాంతరం ఉన్న కావ్యం? -ఆముక్తమాల్యద
38. తెలుగులో కుమారసంభవము అనే స్వతంత్ర కావ్యం రాసిన శివకవి? -నన్నెచోడుడు
39. నన్నయ ఈ రాజు ఆస్థానకవి? -రాజరాజనరేంద్రుడు
40. తిక్కన రాసిన ప్రసిద్ధ గ్రంథం? -నిర్వచనోత్తర రామాయణం
41. శృంగార నైషధ కర్త? - శ్రీనాథుడు
42. ఉద్దండ కవి అనే ప్రసిద్ధనామం కల్గిన తెలుగు కవి? -వేములవాడ భీమకవి
43. వైజయంతీవిలాసం అనే శృంగార ప్రబంధ కర్త? -సారంగుతమ్మయ
44. తొలి తెలుగు ద్వర్థి కావ్యం? -రాఘవ పాండవీయం
45. కాశీయాత్ర చరిత్ర అనే యాత్రా గ్రంథ రచయిత? -ఏనుగుల వీరాస్వామి
46. తాతాజీ అనే పేరు కల్గిన రచయిత? -తాపీ ధర్మారావు
47. కృష్ణరాయల సాహిత్య సభాభవనం? -భువన విజయం
48. బారిష్టర్ పార్వతీశం నవల రాసినవారు? -మొక్కపాటి నరసింహశాస్త్రి
49. ఆంధ్రవాఙ్మయంలోని ప్రథమ సంకలన గ్రంథం? - సకల నీతిసమ్మతం
50. రాజశేఖర చరిత్రమునురాసిన కవి? -మాదయగారి మల్లన
51. ధూర్జటి రాసినది? -శ్రీకాళహస్తీశ్వర శతకము
52. శ్రీ కాళహస్తి మహాత్మ్యమును రచించినది? -ధూర్జటి
53. స్తుతమతియైన యాంధ్రకవి ధూర్జటి పల్కుల కేల కల్గెనోయతులిత మాధురీమహిమ ఈ మాటలు ఎవరివి? -కృష్ణదేవరాయలు
54. రామాభ్యుదయాన్ని రచించిన కవి? -అయ్యలరాజు రామభద్రుడు
55. తెనాలి రామకృష్ణుని రచన? -స్వారోచిష మనుసంభవం
56. ఉద్భటారాధ్యచరిత్రను రాసినది? -తెనాలి రామకృష్ణుడు
57. భట్టుమూర్తికి ఉన్న నామాంతరము? -రామరాజభూషణుడు
58. వసుచరిత్రను రాసినది? -రామరాజభూషణుడు
59. శ్రీకృష్ణదేవరాయలకు ఉన్న బిరుదు? -ఆంధ్రభోజుడు
60. యమునాచార్య చరిత్ర ఏ ప్రబంధంలో ఉంది? -ఆముక్తమాల్యద
61. శ్రీకృష్ణదేవరాయల దగ్గర వున్న కవులను ఇలా పిలుస్తారు? -అష్టదిగ్గజములు
62. వసుచరిత్ర కృతికర్త? -అల్లసాని పెద్దన
63. రసతరంగిణిని రచించినది? -ఈశ్వరదీక్షితులు
64. దేశభాషలందు తెలుగు లెస్స అని పలికినదెవరు?

appscgroup.blogspot.com

-కృష్ణదేవరాయలు

65. కందుకూరి వీరేశలింగం రాసిన గ్రంథం? - ఆంధ్రకవుల చరిత్ర

66. పారిజాతాపహరణంను రాసిన కవి? -నందితిమ్మన

67. ఎదురైనచో తన మదకరీంద్రము డిగ్గి కేలూత యిచ్చి యెక్కించుకొన్న కవి చక్రవర్తి? -శ్రీకృష్ణదేవరాయలు

68. 'మా తెలుగుతల్లికి మల్లెపూదండ' ఈ గేయ రచయిత? - శంకరంబాడి సుందరాచారి

69. వాణి నారాణి అన్న తెలుగు కవి? -పిల్లలమర్రి పినవీరభద్రుడు

70. ప్రపంచమొక పద్మవ్యూహం ఈ కవితలోని తరువాతి పాదం? -కవిత్వమొక తీరనిదాహం

71. ఒకే ఒక సిరాచుక్క లక్షమెదళ్ళకు కదలిక ఎవరిదీ కవిత? - కాళోజీ

72. దేశమును ప్రేమించు మన్నా మంచియన్నది పెంచుమన్నా గేయ రచయిత? - గురజాడ

73. మాకొద్దీ తెల్లదొరతనము.. అని ఎలుగెత్తి చాటిన కవి? - గరిమెళ్ళ సత్యనారాయణ

74. కందుకూరి వీరేశలింగం నడిపిన పత్రిక? - వివేకవర్ధిని

75. సత్కవులు హాలికులైననేమి? అల్కాహాలికులైన నేవి? - శ్రీ శ్రీ

76. సరస్వతీపుత్ర అనే బిరుదున్న ప్రసిద్ధ పండితుడు? - పుట్టపర్తి నారాయణాచార్యులు

77. కర్పూర వసంతరాయలు గేయ కావ్యరచయిత? - సి.నారాయణరెడ్డి

78. ప్రాచీన కూనలమ్మ పదాల బాణీలో ఆధునిక కూన లమ్మ పదాలను రాసిన ప్రసిద్ధకవి? - ఆరుద్ర

79. జీవితం రేడియో సెట్టుకి భర్త ఏరియల్, భార్య ఎర్త్ అని జీవన వేదాంతాన్ని వినిపించినకవి? - ఆరుద్ర

80. నీవు ఎక్కదలుచుకున్న రైలు-జీవితకాలం లేటు అన్న కవి? - ఆరుద్ర

82. నా యీ వచన పద్యాలనే దుడ్డు కర్రలో పద్యాల నడుములు విరగదంతాను అన్న కవి? -పఠాభి

83. భావకవితా భాస్కరుడు అని కీర్తింపబడిన కవి? - దేవులపల్లి కృష్ణశాస్త్రి

84. మహామహోపాధ్యాయ బిరుదు ఉన్న పండితుడు? - కొక్కొండ వేంకటరత్నం పంతులు

85. దీపావళి కావ్యకర్త? - వేదుల సత్యనారాయణశాస్త్రి

86. శ్రీశ్రీకి ఉన్న బిరుదు? -మహాకవి

87. అభినవ పోతన -వానమామలై వరదాచార్యులు

88. విప్లవ భాషావిధాత అనిపించుకున్న కవి? -గుంటూరు శేషేంద్రశర్మ

89. భక్త కవి ఎవరు? -పోతన

90. ఆంధ్రనాటక పితామహుడు బిరుదు గలవారు? -ధర్మవరం రామకృష్ణమాచార్యులు

91. అభినవ వాగనుశాసనులు అనిపించుకున్న భాషాసంస్కర్త? -గిడుగు రామమూర్తి పంతులు

92. ఆంధ్రా ఎడిసన్ -పానుగంటి లక్ష్మీనరసింహం

93. సంస్కృత భాషలో ఆర్యావృత్తాలతో రచించిన మొదటి తెలుగు వ్యాకరణం? -ఆంధ్రశబ్ద చింతామణి

94. ప్రబంధమనే పదాన్ని మొట్టమొదట ఉపయోగిం చిన రాజుకవి? - నన్నెచోడుడు

95. వర్ణనావైచిత్రి కవితాలక్షణం గల కవి? - ఎఱ్ఱన

96. పెళ్ళి-దాని పుట్టుపూర్వోత్తరాలను తెలుగు ప్రజలకు తెలిపింది? - తాపీ ధర్మారావు

97. చదరంగాన్ని ఆడే విధానం గురించి తెలుగులో రాసింది? - ఆరుద్ర

98. బుక్కులు కథను రాసినవారు? -రావిశాస్త్రి

99. దాంపత్యోపనిషత్తు కథను రాసినవారు? -మునిమాణిక్యం నరసింహారావు

100. తెలుగులో యక్షగానాలపై పరిశోధన చేసినవారు? -యస్వీ జోగారావు

101. తొలిసారిగా వేమన పద్యాలను ముద్రించినవారు? -సి.పి.బ్రౌన్

102. కృష్ణాపత్రిక వ్యవస్థాపకుడు? -ముట్నూరి కృష్ణారావు

103. ఆంధ్రపత్రిక వ్యవస్థాపకుడు -కాశీనాథుని నాగేశ్వరరావు

104. తెలుగులో మొట్టమొదటగా జ్ఞానపీఠ బహుమతిని పొందినది? -విశ్వనాథ సత్యనారాయణ

105. హితసూచన అనే గ్రంథాన్ని రాసినవారు? -సామినేని ముద్దు నరసింహంనాయుడు

106. పాతపాళీ-కొత్తపాళీ గ్రంథాల రచయిత? - తాపీ ధర్మారావు

107. ఫిడేలు రాగాల డజన్ అనే కావ్యాన్ని రాసిన కవి? - పఠాభి

108. కథాకథన శైలి గల కవి? -నన్నయ

109. సాక్షి వ్యాసాలు రాసినవారు? -పానుగంటి లక్ష్మీనరసింహం

110. మువ్వగోపాల పదములు రాసినది? -క్షేత్రయ్య

111. రాధికాస్వాంతనము అనే శృంగార ప్రబంధ కర్త? - ముద్దుపళని

112. కచటతపలు అనే హాస్యరచనను చేసిన వారు? - చాగంటి సోమయాజులు

113. శివభారతం కావ్యకర్త? - గడియారం వేంకటశేషశాస్త్రి

114. రంగనాథ రామాయణం ఏ చందస్సులో రాయబడింది? - ద్విపద

115. గోన బుద్ధారెడ్డి రచన? -రంగనాథ రామాయణం

116. అభినవ దండి అనే బిరుదు కల్గిన తెలుగు కవి? -కేతన

117. సింహాసన ద్వాత్రింశిక కావ్యకర్త? -కొఱవి గోపరాజు

118. ఉభయకవిమిత్రుడు అనే బిరుదు ఉన్న కవి? - తిక్కన

119. ఎఱ్ఱన రాసిన స్వతంత్ర గ్రంథం? - నిర్వచనోత్తర రామాయణం

120. జైమిని భారతమును రచించినది? - పిల్లలమర్రి పినవీరభద్రుడు

## జాబ్స్... జాబ్స్

### సింగరేణి కాలరీస్

ఖమ్మం జిల్లా కొత్తగూడెంలోని సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ స్పెషలిస్ట్ డాక్టర్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసింది.

**ఖాళీలు:** జనరల్ మెడిసిన్, జనరల్ సర్జరీ, ఆర్థోసర్జరీ, చెస్ట్ ఫిజీషియన్, ఈఎన్‌టి సర్జన్, రేడియాలజీ, డెర్మటాలజిస్ట్ , పెల్త్, ఆప్తల్మాలజిస్ట్,

**అర్హత:** సంబంధిత స్పెషలైజేషన్‌లో పిజి డిగ్రీ/ డిఎన్‌బి/ ఎండి/డిప్లొమా/ఎం.ఎస్ ఉండాలి.

**వయసు:** 1 జనవరి 2014 నాటికి 45 ఏళ్లలోపు ఉండాలి.

**ఎంపిక:** వాక్-ఇన్ ఇంటర్వ్యూ ఆధారంగా

**వాక్-ఇన్ తేది:** 6 ఫిబ్రవరి

**ప్రదేశం:** సింగరేణి భవన్, ఎస్‌సిసిఎల్, రెడ్ హిల్స్, లక్డీకాపూల్, హైదరాబాద్

**వెబ్‌సైట్:** www.scclmines.com

### సీడ్వాక్‌లో ప్రాజెక్ట్ అసిస్టెంట్‌లు

సెంటర్ ఫర్ డెవలప్‌మెంట్ ఆఫ్ అడ్వాన్స్‌డ్ కంప్యూటింగ్ (సీడ్వాక్). హైదరాబాద్, ఢిల్లీ, నోయిడా, తదితర కేంద్రాల్లో ప్రాజెక్ట్ ఇంజినీర్, ప్రాజెక్ట్ అసోసియేట్ తదితర పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసింది.

**ప్రాజెక్ట్ ఇంజినీర్లు :** అర్హత : సంబంధిత విభాగంలో బిఈ/ బిటెక్ / ఎంఈ / ఎం.టెక్ / ఎంసిఏ అనుభవం ఉండాలి. పిహెచ్‌డి అభ్యర్థులు కూడా అర్హులు.

**ప్రాజెక్ట్ అసోసియేట్:** అర్హత : సంబంధిత విభాగంలో బిఈ/బిటెక్/ఎంసిఏ ఉండాలి.

**ప్రాజెక్ట్ సర్వీస్ అండ్ సపోర్ట్ :** అర్హత: డిగ్రీ /పిజితోపాటు ఆఫీస్ అడ్మినిస్ట్రేషన్‌లో అనుభవం అవసరం.

దరఖాస్తు : ఆన్‌లైన్‌లో, చివరి తేది : 17 ఫిబ్రవరి

**వెబ్‌సైట్:** www.cdacnoida.in

appscgroup.blogspot.com